# అమ్మా...భవానీ



ద్రాక్షారామ/-నవభూమి: దేశంలో ప్రధానమైన శక్తిపీఠాలు 18. వీటిని అష్టాదశ శక్తి పీఠాలు అంటారు. అందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే రెండు శక్తిపీఠాలు ఉండడం విశేషం. అందులో ఒకటి ద్రాక్షారామలో ఉండగా, మరొకటి పిఠాపురంలో ఉంది. సతీదేవి తండ్రి దక్షుడు యజ్ఞం తలపెట్టి అల్లుడైన శివుడిని తప్ప దేవతలందరినీ ఆహ్వానిస్తాడు. తండ్రి నిర్వహిస్తున్న యజ్ఞం తిలకించాలని సతీదేవి కోరుతుంది. శివుడు నిరాకరించడంతో సతీదేవి ఒంటరిగా యజ్ఞానికి వెళుతుంది. అక్కడ తండ్రి చేసిన అవమానం భరించలేక ద్రాక్షాయణి నేలపై తన బొటనవేలితో రాసి అగ్నికీలలు సృష్టించి ఆత్మాహుతి చేసుకుంటుంది. సతీవియోగం భరించలేని ప్రళయ రుద్రుడు సతీదేవి సూక్ష్మ శరీరాన్ని భుజస్కంధాలపై ధరించి విలయతాండవం చేస్తాడు. ఈ ప్రళయానికి అడ్డుకట్ట వేసేందుకు విష్ణువు సతీదేవి సూక్ష్మ శరీరాన్ని తన సుదర్శన చక్రంతో 108 ఖండాలుగా చేస్తాడు. అవి భూమిపై పడిన ప్రాంతాల్లో అష్టాదశ శక్తిపీఠాలుగా ఏర్పడ్డాయని పురాణ కథనం. అందులో 101 విశేషంగా, 52 పీఠాలు ముఖ్యమైనవిగా , ముఖ్యాతిముఖ్యమైన 18 భాగాలు పడిన చోట అష్టాదశ శక్తి పీఠాలుగా విరాజిల్లుతున్నాయి. అష్టాదశ శక్తిపీఠాల్లో ముఖ్యమైంది పిఠాపు రంలోని పుర్హూతికాదేవి ఆలయం. అష్టాదశశక్తి పీఠాల్లో దశమ శక్తి పీఠానికి అధిష్టాన దేవతైన పుర్హూతికాదేవి కొలువైన క్షేత్రం పిఠాపురంలోని ఈ పాదగయ క్షేత్రం. ఇది దక్షిణకాశీగా, శక్తిపీఠంగా విరాజిల్లుతోంది. అష్టాదశ శక్తి పీఠా ల్లో ముఖ్యమైన పీఠభాగం(పిరుదులు) పడినచోటే పీఠాపురంగా, పీఠభాగానికి అధిష్టాన దేవత కావడంతో ఇక్కడ అమ్మవారు పీఠాంబికగా, పురుహుతు(ఇంద్రు)డు విద్యోపాసన చేయడంతో అతడి కోరిక మేరకు పురుహుతికాదేవి నామంగా ప్రసిద్ధి గాంచిందని స్కాంధ మహాపురాణం భీ మఖండంలో వ్యాసభగవానుడు అమ్మవారి గురించి వర్ణించారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో కొలువుదీరిన మాణిక్యాంబ అమ్మవారు అష్టాదశ శక్తి పీఠాల్లో ద్వాదశ (12వ) శక్తిపీఠంగా పూజలందుకుంటున్నారు. అందులోని చెంప భాగం పడడంతో ఇది ద్వాదశ శక్తి పీఠం ద్రాక్షారామలో మాణిక్యాంబగా అవతరించిందని పురాణగాథ. భీమేశ్వరాలయంలో మాణిక్యాంబ అమ్మవారిని దక్షిణాభిముఖంగా సాలగ్రామశిలతో నిర్మితమైన శ్రీచక్రం బిందువుపై ఆదిశంకరాచార్యులు పునఃప్రతిష్ఠ చేశా రు. అష్టాదశ శక్తి పీఠాలలో ఎక్కడా జరగని విధంగా ఏకకాలంలో అమ్మవారికి, శ్రీచక్రా నికి అర్చన జరగడం ప్రత్యేకత.మాలధారణం..దసరా పర్వదినాల్లో భవానీ దీక్ష తీసుకోవడం ఓ సంప్రదాయంగా వస్తోంది. దేవీ నవరాత్రి ఉత్సవాల సమయంలో 11 రోజుల పాటు ఈ దీక్షను చేపడతారు. అమ్మవారి అనుగ్రహం పొందా లనుకునేవారు ఈ మాలను ధరిస్తారు. దీక్షలో సింధూర రంగు వస్త్రాలు ధరించి నియమనిబంధనలను కచ్చితంగా పాటిస్తారు. వీరిని 'భవానీ' అనే పిలుస్తారు. ఆడమగా తేడా లేకుండా అందరికీ ఇదే పేరు. బెజ వాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత దీక్ష విరమిస్తారు. వాహనాల్లో వెళ్లేవారితో పాటు లక్షలాది మంది తమ స్వగ్రామాల నుంచి కాలినడకన ఇంద్రకీలాద్రి వెళుతున్నారు. ప్రముఖుల దగ్గర నుంచి సామాన్యుల వరకు దీక్ష తీసుకుంటారు. ఈసారి మంత్రి వాసంశెట్టి సుభాష్ నాలుగోసారి భవానీ మాలధారణ చేసి దీక్ష చేపట్టారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం రోజున ద్రాక్షారామలో పీఠం ఏర్పాటు చేసుకుని భవానీ దీక్ష చేపట్టారు. స్వతహాగా అమ్మవారి భక్తుడైన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి భవానీమాల ధరించి అమ్మవారి సేవలో ఉన్నారు. ఇప్పటివరకు ఆయన తొమ్మిది పర్యాయాలు భవానీమాల ధరించారు. ఇంట్లోనే పీఠం ఏర్పాటు చేసుకుని నవ రాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు. 2004వ సంవత్సరం నుంచి ఇంట్లోనే అమ్మవారి పీఠం ఏర్పాటు చేసుకుని కుదిరిన ఏడాదిలో మాలధారణ చేసుకుని అమ్మవారిని కొలుస్తున్నట్టు చెప్పారు.దసరా పండుగ వచ్చిందంటే చాలు.. అమలాపురంలో జరిగే శరన్నవరాత్రుల సంబరాలు ప్రతీ ఒక్కరికి గుర్తొ స్తాయి. ముఖ్యంగా ఇక్కడ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే చెడీతాలింఖానా ఎంతో ప్రత్యేకం. వీటిని తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అశేష ప్రజానీకం తరలివస్తారు. అమలాపురంలో సుమారు 189 ఏళ్లకు పైగా జరిగే ఉత్సవాలకు చారిత్రాత్మక ప్రాధాన్యత ఉంది. 1835వ సంవత్సరంలో బ్రిటీషు ప్రభుత్వ అనుమతి పొంది కొంకాపల్లిలో దసరా ఉత్సవాలు ప్రారంభించారు. ఈ ఏడాది 189వ విజయదశమి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. కొంకాపల్లిలో ఐరావతం, రాజహంస వాహనాలపై అమ్మవారి ఉత్సవమూర్తుల నుంచి భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. మహిపాలవీధిలోని శ్రీఅబ్బిరెడ్డి రామదాసు చెడీతాలింఖానా 1856వ సంవత్సరంలో ప్రారంభమైంది. శ్రీరాజహంస వాహనంపై భారీ ఊరేగింపు నిర్వహిస్తారు. 169వ విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కొంకాపల్లి-మహిపాలవీధుల ఆధ్వర్యంలో చెడీతాలింఖానా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. పట్టణంలోని నల్లావీధి, గండువీధి, రవణం వీధి, రవణంమల్లయ్య వీధి, శ్రీరామపురం వీధుల్లో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ప్రతి ఏటా దసరా ఉత్సవాల ముగింపు రోజున భారీ ఊరే గింపులు నిర్వహిస్తారు. కర్రలు, కత్తులు, పటాకత్తులు, బల్లాలు, లేడి కొమ్ములు, అగ్గి బరా టాలు, సరిగమలు, బంతుల తాళ్లు, కత్తి-డాలు, అగ్గి తాళ్లు వంటి వాటితో ఒళ్లు గగుర్పాటు కలిగించే విన్యాసాలను చెడీ తాలింఖానాలో ప్రధానంగా నిర్వహిస్తారు.కళ్లకు గంతలు కట్టుకుని పొట్టపై కూరగాయలు, కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, బూడిద గుమ్మడికాయలు వంటివి కత్తులతో ఒక్క వేటుకు నరకడం ప్రత్యేక ఆకర్షణ.రాజమహేంద్రవరంలో మూడు లాంతర్ల సెంటరుగా పేరుగాంచిన ప్రస్తుత దేవీచౌక్‌కు ఆ పేరు రావడానికి శ్రీబాలాత్రిపుర సుందరీదేవి విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్టించడమే ప్రధాన కారణం.




నవభూమి
జిల్లా అనుబంధం
07 అక్టోబర్,2024 సోమవారం|పేజీలు:5
www.epaper.navabhoomi.in


## వేతన బకాయిలు తక్షణమే
# చెల్లించాలి




శ్రీకాకుళం -నవభూమి: వెలుగు సంస్థలో పనిచేస్తున్న వీవోఏలకు వేతన బకా యిలను వెంటనే చెల్లించాలని, రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలని యూనియన్ గౌరవాధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అసిరినాయుడు, సీఐటీయూ నాయకులు పి.తేజేశ్వరరావు, ఎన్‌వీ రమణ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వారు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ముందుగా ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెలవారీ జీతాలు లేక వీవోఏలు ఆర్థి కంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో వీవోఏలు ఉండడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం మారు తున్న ప్రతీసారి వీవోఏలపై రాజకీయ వేధింపులు తీవ్రమవుతున్నాయని, వీటిని ఆపాలని వారు కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంతో వీవోఏలు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్‌కు విన తిపత్రం అందజేశారు. కమిటీ సభ్యులు డి.జోగారావు, జి.యర్రయ్య, శ్రీనివాసరావు, శంకరుడు, జయంతి, అనూరాధ, గంగయ్య, రాజ్యలక్ష్మి, అప్పారావు పాల్గొన్నారు.

# భవనాన్ని వినియోగించుకోవచ్చు



## నైపుణ్యాలే లక్ష్యంగా 10వ తరగతి పిల్లలకు ఇంటర్న్షిప్ ప్రోగ్రాం జిసి డిఓఎంఏకే భీమరావు



**ముమ్మిడివరం(నవభూమి)** వృత్తి విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తు కెరీర్ లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు అని జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి ఎంఎ కె భీమారావు అన్నారు. ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో భాగంగా సమగ్ర శిక్ష స్టేట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఐఏఎస్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.ఎం.శ్రీ గవర్నమెంట్ హై స్కూల్ అనాతవరం విద్యార్థుల ఇంటర్నషిప్ ప్రోగ్రాం ను పర్యవేక్షించారు. పిల్లలతో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ కోర్స్ యొక్క ఉద్యోగ అవకాశాలను మరియు వృత్తివిద్య యొక్క అవసరతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసెక్ట్ కోఆర్డినేటర్ అయినటువంటి ఎం భుజంగరావు గారు మరియు ఒకేషనల్ ట్రైనర్ ఎం ప్రవీణ్ పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: డి.సి.సి అధ్యక్షుడు మీసాల సుబ్బన్న



**మాడుగుల అక్టోబర్ నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో అనకాపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడు మీసాల సుబ్బన్న శనివారం పర్యటించడం జరిగింది. ఆయన అనకాపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడు గా ఎంపికైన తరువాత మొదటి సారి మాడుగుల కు రావడం జరిగింది. ఆయన ఇక్కడ జరిగిన నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రతి గ్రామం లోని , మండలం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ కోసం పని చేసే వ్యక్తులతో పార్టీ నిర్మాణం చేపట్టి గ్రామ స్థాయి నుంచి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్‌సీసీ అకాడమీ స్థాపనకు కృషి

**రాజానగరం, –నవభూమి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక ఎన్‌సీసీ అకాడమీ స్థాపనకు కృషిచేస్తున్నామని ఎన్‌సీసీ (ఏపీ, తెలంగాణ) ఎస్‌ఎన్‌ఐసీ, కాకినాడ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వీఎం రెడ్డి తెలిపారు. గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సమైక్యత శిబి రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల సంప్రదింపులతో ఆయా ప్రాంతాల్లో అనువైన ప్రాంతాల్లో ఎన్‌సీసీ అకాడమీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. గుంటూరులో ఏపీకి ప్రత్యేక ఎన్ సీసీ డైరెక్టరేట్ కోసం ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే వైజాగ్, తిరుపతి ప్రాంతాల్లో స్థల పరిశీలన చేశామన్నారు.

### దివ్యాంగులకు ఎప్పుడు ఏ కార్యక్రమానికి అవసరమైనా కార్యాలయం

# భవనాన్ని వినియోగించుకోవచ్చు

- ఏ అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు ఎప్పుడూ తెరిచివుంటాయి
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్









**నెల్లూరు,అక్టోబర్ 6,(నవభూమి)::**అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా బధిరుల సంఘం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు పాల్గొని.. ఆంధ్రప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కుమార్,ఆంధ్ర ప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి.. అంతర్జాతీయ బధిరుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సైన్ లాంగ్వేజ్ చాలా గొప్ప విషయం అని,ప్రపంచంలో సుమారు 10 కోట్ల మంది బధిరులు సైన్ లాంగ్వేజ్ ను వినియోగిస్తున్నారు.బధిరులకు సమాజంలో కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా సైన్ లాంగ్వేజ్ దోహదం చేస్తోంది అని,దివ్యాంగుల సంక్షేమంపై తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ ను రూ.3 వేలు నుంచి రూ.6 వేలకు పెంచింది అని,ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ సైన్ లాంగ్వేజ్ తెలిసిన వారిని అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మన్నెం పెంచలనాయుడు, హజరత్ నాయుడు, బాబు చౌదరి, జాఫర్ షరీఫ్, బాలకృష్ణ చౌదరి,ఆంధ్ర ప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ప్రధాన కార్యదర్శి టి గంగాధర్,నెల్లూరు జిల్లా బధిరుల క్రీడా సమాఖ్య పి మల్లేశ్వరరావు అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వి.మాధవ్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా వడ్డే ఓబన్న

# 178వ వర్ధంతి

**హొళగుంద.అక్టోబర్ 06 (నవభూమి)** వడ్డే ఓబన్న 178వ వర్ధంతిని మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలోఘనంగా నిర్వహించుకున్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించరూ.అనంతరం మండల వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు వడ్డే మారెన్న మాట్లాడుతూ ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు. ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు మరియు కంపెనీకి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈ రోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా సీరియస్ గా తీసుకుంది.కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకుంటున్నాము. జోహార్ స్వతంత్ర సమర వీరా! జోహార్ వడ్డే ఓబన్నా! ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం వడ్డెర సంఘం నాయకులు వడ్డే హనుమంతు, వెంకటేష్, వీరేష్ తాయప్ప, మర్రిస్వామి, చిన్న వీరేశ్, గోపాల్, కరిబీర మరియు గ్రామ ప్రజలు, కులస్థులు పాల్గోన్నారు




## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు- ప్రిన్సిపల్ డా. కె. రత్న మాణిక్యం



**చింతూరు నవభూమి న్యూస్ :-** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలిపారు. కళాశాలలో బిఏ,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ,బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్స్ పొందవచ్చునన్నారు. బి ఏ(పొలిటికల్ సైన్స్) , బి ఏ (ఎకనామిక్స్), బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ , బిఎస్సి ( జువాలజీ) ,బీఎస్సీ (కెమిస్ట్రీ )కోర్స్ లలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాల ఆఫీసు నందు సంప్రదించాలని కోరారు.

## ఆదర్శ విద్యార్థి కేంద్రాలు జాన్ వెస్లీ ఫౌండేషన్




**విజయవాడ రూరల్,గొల్లపూడి:(05 అక్టోబర్):** ఆదర్శ విద్యార్థులకు పేదలకు నిరుపేదలకు సేవ చేస్తున్నారు జాన్ వెస్లీ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ 60 పైగా జాన్ వెస్లీ గారు మురికివాడలో నివసించే చిన్న పిల్లలకు ప్రతిరోజు పోస్టాహార భోజనము మరియు నాణ్యమైన విద్యను అందజేస్తున్నాము పిల్లలు కలలో ఆనందాన్ని చూస్తూ ఒకప్పుడు ఏ గమ్యం లేకుండా జీవించిన వారు ఇక్కడ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాము.

## అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఎస్సై మహమ్మద్ రఫీ

**మేదరమెట్ల, అక్టోబర్ 6 ( నవభూమి )** కొరిసపాడు మండలం మేదరమెట్ల మీదగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిపోతున్నాయని సమాచారంతో ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం తన సిబ్బందితో కలిసి వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో ఉన్న 50 కేజీల బియ్యం బస్తాలను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలియజేశారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఎవరైనా అక్రమంగా బియ్యం సరఫరాకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ రఫీ హెచ్చరించారు.



### చివరి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి

# ప్రభుత్వం ముందడుగు

- సాగర్ ఆయకట్టు ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో
- చివరి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్









**సంతమాగులూరు, అక్టోబర్ 6 ( నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలో 35 కి.మీ. మేర ప్రవహిస్తూ లక్షా 80 వేల ఎకరాలకు నీళ్లు అందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 ను రైతులు,ఎన్నెస్పీ అధికారులతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే నీరు వృధాగా పోకుండా కాలువలో పేరుకు పోయిన చిల్లచెట్లు, సిల్ట్ పూడికను తీయించాలని, అలాగే కాలువ అంతటా తిరిగి షట్టర్లకు రిపేర్లు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా షట్టర్లు ఏర్పాటు చేయించాలని, కాలువ పరివాహక ప్రాంతంలో జింగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎగువ పొలాలకు సైతం నీరు అందించాలని, పర్చూరుకు సైతం సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పోలిరెడ్డి ఎత్తిపోతల పథకంపై స్పందిస్తూ..పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది కల్లా కొరిశపాడు రిజర్వాయర్‌ను నీళ్లతో నింపుతామని, ఆగిపోయిన భవనాసీ రిజర్వాయర్ పనులను రీఎస్టిమేట్ చేసి పునః ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు విరిగిపోతే గత ప్రభుత్వం రిపేర్ చేయించలేకపోయిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 గేట్లు మరమ్మతులకు నిధులు కేటాయింపులు జరిపి యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని తెలిపారు,త్వరలోనే పూర్తి చేసి గుండ్లకమ్మ రిజర్వాయర్ ద్వారా 90 వేల ఎకరాలకు నీళ్లు ప్రజలకు త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో అలసత్వం వద్దు

**రాజమహేంద్రవరం, -నవభూమి:** నేరాల అదుపులో ఎట్టిపరిస్థితుల్లోను చిన్నపాటి అ లసత్వానికి కూడా తావు ఇవ్వొద్దని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. జూదంపై ఉక్కుపాదం మోపాలని, మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాల్సిందేనని స్పష్టం చేశా రు. రాజమహేంద్రవరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్, సౌత్‌జోన్ డీఎస్పీ కార్యాలయాల్లో శనివారం ఆయ న వార్షిక తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తు, విచారణ, నేరాల తీరుపై ఆరా తీ శారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల నియంత్రణపై ఎస్పీ నరసింహ కిషో ర్ తనతో చర్చించారన్నారు. దసరా, దీపావళి వేడుకల సంద ర్భంగా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదే శించామన్నారు. గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు ప్రజలకు సహకరించాలన్నారు. అక్రమ మద్యం, గంజాయి, సారా, పేకాట వంటివాటి నిర్మూ లనకు కృషిచేయాలన్నారు. కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతా లపై నిఘా ఉంచాలని చెప్పారు. ఇళ్లల్లో దొంగతనా లపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరాలు జరగకుండా ప్రజల కు అవగాహన కల్పించడంతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు. సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి ఇబ్బందులపై ఆరా తీశారు. సర్వీసులో రిమార్కుల లేకుండా విధు లు నిర్వర్తించాలన్నారు. ఫ్రెండ్లీ, విజుబుల్ పోలీసిం గ్‌కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఫిర్యాదుదా రులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు.



## సరస్వతి దేవి అవతారంలో దుర్గా పోలిపిల్లమ్మ అమ్మవారు




**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక నవర వీధి లో వెలసియున్న శ్రీ దుర్గా పోలిపిల్లమ్మ అమ్మవారు 9-10-2024 బుధవారం మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవి అవతారం లో దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఆరోజు గ్రామం లోని ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ప్రస్తుతం 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న మీ పిల్లలను తీసుకువచ్చి అమ్మవారి దర్శనం చేయించి ఆరోజు దాతలు యొక్క సహాయ సహకారాలతో సుమారుగా 1000 మంది విద్యార్థిని విద్యార్థులకి ఒక పుస్తకం మరియు ఒక పెన్ను అమ్మవారి ఆశీర్వాదంతో దాతల ద్వారా ఇవ్వడం జరుగుతుంది. కనుక దసరా నవరాత్రుల లో భాగంగా కనీసం ఆ ఒక్క రోజు అయినా కుటుంబ సమేతంగా విచ్చేసి మాడుగుల శ్రీ దుర్గా పోలిపిల్లమ్మ అమ్మవారు సరస్వతి దేవి అవతారం లో దర్శనమిస్తారు , కనుక ప్రతీ ఒక్కరూ అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. కావున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రుల తో కలిసి రావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

### ఏలూరి ఉచిత మెగా కంటి శిబిరానికి

# విశేష స్పందన

- వైద్య శిబిరానికి793 మంది హాజరు
- శస్త్ర చికిత్సకు 130 మందికి రిఫర్
- ప్రజాసేవలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరు










**పర్చూరు, అక్టోబర్ 6 ( నవభూమి)** ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఏడు గంటలను మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపికౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుకు హాజరైన వారికి పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు హాజరైన వారికి ప్రత్యేక వైద్య బృందం రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 793 మంది హాజరు కాగా 130 మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, కామేపల్లి హరిబాబు, కామినేని జనార్ధన్, బేతపూడి సురేష్ లు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలందించడంలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరన్నారు. ప్రజాఆరోగ్యం పట్ల ఒక బాధ్యతగా నెలనెలా నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి కంటి వైద్య శిబిరాలు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చురుగొన్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా సేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య శిబిరాలను ఎన్నికల వరకే కాకుండా నిరంతరం కొనసాగించడంలో ఏలూరికి సాటిలేరన్నారు. సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి కంటి వైద్య శిబిరం ద్వారా సేవలందిస్తూ కంటి వెలుగు ప్రదాతగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచాడన్నారు. గత15 ఏళ్లుగా రాజకీయాలకతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ లక్ష మందికి కంటి వైద్య శస్త్ర చికిత్సలు అందించేలా నిరంతరం క్యాంపులు నిర్వహించి చికిత్సలు చేయిస్తున్నారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు అడుసు మల్లి శ్రీనివాసరావు, కృష్ణయ్య ,అనీల్, సుధాకర్, విష్ణు, గోరంట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ మార్చి 2026

**చింతూరు, -నవభూమి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించుకున్న టార్గెట్ మార్చి 2026 దిశగా ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ముమ్మరమైంది. మధ్యప్రదేశ్ నుంచి విడిపోయి ఛత్తీస్‌గఢ్ ఏర్పడ్డ 24 ఏళ్లకాలంలో ఇదే అతి పెద్ద ఎన్‌కౌంటర్. అంతేకాదు మావోయిస్టులకు అతి పెద్ద నష్టం కూడా. ఏకంగా 31 మంది మావోయిస్టులు జవాన్ల చేతిలో ఏకకాలంలో మృతి చెందడమనేది పెద్ద విజయంగా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భావిస్తోంది. అదే దశలో ఇది డబుల్ ఇంజన్ విజయమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి పేర్కొనడం గమ నార్హం. దివంగత కాంగ్రెస్ నాయకుడు మహేంద్రఖర్మ నేతృత్వంలో 2006లో సల్వాజుడుం ఏర్పడడం, ఆదివాసీ యువతకే నేరుగా తుపాకులిచ్చి మావోయి స్టుల వేటకు సంసిద్ధం చేయడంతో మొదలైన మావోయిస్టుల నష్టాలు నాటి నుంచి రోజురోజుకు పెరుగుతూ పోతున్నాయి. ఈ ఏడాది మేనెలలో కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విష యం విదితమే. ఇదే అతి పెద్ద ఎన్‌కౌంటర్‌గా గుర్తించిన క్రమంలో ఇప్పుడు 31 మంది మావోయిస్టులు కాల్పుల్లో మృతి చెందడంతో ఆ సంఖ్య దాటిపోయింది. ప్రతి ఐదు కిలోమీటర్లకో పోలీసు క్యాంప్ మావోయిస్టుల అణచివేతే లక్ష్యంగా కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి. ఇందులోభాగంగా ఛత్తీస్‌గడ్‌లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలపై ప్రభుత్వం కన్నేసింది. జవాన్ల సహకారంతో ప్రతి మారుమూలలకు రహదార్ల విస్తరణ పనులు మొదలుపెట్టారు. అదే దశలో ప్రతి ఐదు కిలోమీ టర్లకు ఒక పోలీసు క్యాంపు ఏర్పాటు జరుగుతోంది. ఒక్కో క్యాంపులో 500 నుంచి 1000 మంది వరకు జవాన్ల పహారా నిత్యం సాగుతోంది. మొన్నటి వర కు అబూజ్‌మాడ్‌లో అడుగుపెట్టేందుకు సంకోచించిన జవాన్లు ఇప్పుడు అక్కడ జల్లెడ పడుతూ మావోయిస్టులపై చేస్తున్న యుద్ధంలో పైచేయి సాధిస్తున్నారు. తాజా ఎన్‌కౌంటర్ కూడా అబూజ్‌మాడ్ పరిధిలోనే జరగడం గమనార్హం. 2005 నుంచి ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ముమ్మరమైంది. గతంలో సీఆర్‌పీఎఫ్, నాగాలాండ్ తదితర బలగాలను వందల సంఖ్యలో ఛత్తీస్‌గఢ్‌కు రప్పించి మావోయిస్టుల వేట మొదలుపెట్టారు. అయినా దాదాపు పదేళ్ల కాలం మావోయిస్టులదే పైచేయిగా సాగింది. బలగాలకు స్థానికంగా పట్టు లేకపోవడం, ఆదివాసీ భాష రాకపోవడంతో పెద్దమైనస్‌గా మారిందన్న అభిప్రాయాలుండేవి. దీంతో జవాన్లు నిత్యం మావోయిస్టుల చేతిలో ప్రాణాలు కోల్పోయేవారు. ఇది గుర్తించిన పోలీసుశాఖ స్థానిక ఆదివాసీ యువతీయువకులతోపాటు మరో అడుగు ముందుకేసి మావోయిస్టు పార్టీలో పనిచేసి లొంగిపోయిన ఆదివాసీ యువతకు కూడా బెటాలియన్లలో ఉద్యోగాలిచ్చి మావోయిస్టులపై యుద్ధం మొ దలుపెట్టారు.



## జిల్లాలో నూతన మద్యం దుకాణాలకు 300 అప్లికేషన్‌లు



**అమలాపురం. అక్టోబర్6 (నవభూమి ప్రతినిధి).** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు 3వందల అప్లికేషన్ లు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్. ఎస్ కే డి వి ప్రసాద్ తెలిపారు మేరకు ఆయన అమలాపురంలో మీడియాకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు జిల్లాలో 133 మద్యం దుకాణాల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో ఒకటవ తేదీ నుంచి ఇప్పటివరకు 300 అప్లికేషన్ లో వచ్చాయని . జిల్లాలో ఆరు ఎక్సైజ్ స్టేషన్ లో ఉన్నాయని రాజోలు రామచంద్రపురం అమలాపురం కొత్తపేట ఆలమూరు ముమ్మిడివరం స్టేషన్లకు సంబంధించి గతంలో ప్రభుత్వం 150 మద్యం షాపులు నిర్వహించగా వాటిని కుదించి 133 షాపులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు ఈ ప్రక్రియ ఈనెల ఒకటో తేదీ నుండి అప్లికేషన్ ఎక్సైజ్ స్టేషన్లో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఇప్పటివరకు ఆర్ ఎక్సైజ్ స్టేషన్ లో పరిధి నుండి సోమవారం 300 అప్లికేషన్ల అందినట్లు ఈ అప్లికేషన్స్ స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు అనంతరం 11వ తేదీ ఉదయం 8 గంటల నుండి అధికారులు లబ్ధిదారుల సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహణలో డ్రా జరుగుతుందని తెలిపారు దరఖాస్తు.లు స్వీకరణ మూడు పద్ధతుల్లో. ఆన్లైన్ ఆఫ్లైన్ హైబ్రిడ్ గా స్వీకరిస్తున్నామని ప్రక్రియ ముగిసిన తరువాత జిల్లా కలెక్టర్ సమక్షంలో గోదావరి భవన్ వద్ద అధికారులు అప్లై చేసిన లబ్ధిదారుల సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని రాతగిలిన మొదట లబ్ధిదారుని ఎంపిక అందరు సమక్షంలో జరుగుతుందని అన్నారు

## పునరావాసం..
# సమస్యలతో సావాసం

**హిరమండలం–నవభూమి:** వంశధార నిర్వాసితులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. పునరావాస కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. పలు కాలనీల్లో సీసీ రోడ్లు, కాలువలు లేవు. ఇళ్ల ముందే మురుగు నీరు నిలిచిపోతుంది. తాగునీరు ఎప్పుడు వస్తుందో తెలియదు. విద్యుత్ వెలుగులకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల ఊసేలేదు. దీంతో నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదు. ఐదేళ్లలో ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.వంశధార నిర్వాసిత కాలనీలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కనీస మౌలిక సౌకర్యాలు లేక నిర్వాసితులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హిరమండలం వద్ద వంశధార రిజర్వాయర్ నిర్మాణానికి 2005లో అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అంతకు ముందు వంశధార ఫేజ్–2, స్టేజ్–2 కింద మూడేళ్లపాటు సర్వే నిర్వహించి వివిధ మండలాల్లోని 19 గ్రామాల్లో 7,104 నిర్వాసిత కుటుంబాలను గుర్తించారు. ఇందులో 4,734 కుటుంబాలకు కొత్తూరు, ఎల్.ఎన్.పేట, హిరమండలం మండలాల్లో పలు చోట్ల పునరావాసం కల్పించారు. ఒక్కో కుటుంబానికి ఇల్లు కట్టుకునేందుకు 5సెంట్ల చొప్పున స్థలం కేటాయించారు. దీంతో చాలామంది నిర్వాసితులు ఇళ్లు కట్టుకున్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా కొన్ని పునరావాస కాలనీల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పునరావాస కాలనీలు ఎలా ఉండాలంటే? నిర్వాసితులు నివాసం ఉంటున్న పాత గ్రామాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. గుడి, బడి, శ్మశానం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ, పాల సేకరణ, పంచాయతీ భవనాలతో పాటు అదనంగా సామాజిక భవనాలను అందంగా కట్టించాల్సి ఉంది. 24 గంటలూ తాగునీరు, విద్యుత్ సరఫరా.. ఇలా ఎన్నో సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. కానీ పలు పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న పునరావాస కాలనీలో 132 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో చాలా మంది నిర్వాసితులు ఇళ్లు కట్టుకునేందుకు ముందుకు రావడం లేదు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించలేదు. పంచాయతీ, అంగన్వాడీ, కమ్యూనిటీ తదితర భవనాలు లేవు. విద్యుత్ లైన్లు పూర్తిస్థాయిలో లేవు. మంచినీటి ట్యాంకు ఉన్నప్పటికీ నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. వర్షం కురిస్తే నీరు వెళ్లే మార్గం లేక ఇళ్ల మధ్యలో నిలిచిపోతుంది. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని గత వైసీపీ నాయకులు, అధికారులకు కోరినా ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు.కొత్తూరు మండలంలోని గూనభద్ర పునరావాస కాలనీలో పూర్తిగా శ్మశానవాటిక లేదు. దీంతో మృతదేహాల దహన సంస్కారాలకు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాలు, ఊరికి దూరంగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.ఎల్ఎన్‌పేట మండలంలోని శ్యామలాపురం ఆర్అండ్ఆర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయలేదు. దీంతో పిల్లలు పక్క గ్రామంలోని పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. పంచాయతీ, అంగన్వాడీ భవనాలు లేవు. ఇదే మండలంలోని మోదుగువలస పునరావాస కాలనీలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను నాసిరకంగా నిర్మించడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని చోట్ల కాలువలు ఆనవాళ్లు లేకుండా పోయాయి. తాయిమాంబపురం పునరావాస కాలనీలో ఆంగన్వాడీ, కమ్యూనిటీ భవనాలు శిథిలావస్థకు చేరాయి.ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస పునరావాలస కాలనీలో ఇప్పటికీ దేవాలయాల నిర్మాణం పూర్తి కాలేదు. బిల్లుల చెల్లింపు జరగకపోవడంతో ఆరేళ్ల నుంచి రామాలయం, శివాలయం, దుర్గమ్మగుడి, సాయిరాం మందిరం నిర్మాణాలు మధ్యలోనే నిలిచి పోయాయి. ఇటీవల గామస్థులు విరాళాలు వేసుకొని ఆలయాలకు సంబంధించిన చిన్నచిన్న పనులు చేపట్టారు. కమ్యూనిటీ భవనం, పార్క్ నిర్మాణానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వమైనా తమ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# ఇంటర్‌లో సరికొత్త మార్పులు

**నరసన్నపేట–నవభూమి:** ప్రభుత్వ కళాశాలల్లోని ఇంటర్మీడియట్‌లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రోగెస్ కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలు చేయాలంటూ ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. ప్రోగ్రెస్ కార్డుల విధానం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు మదింపు చేసి.. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయనుంది. అలాగే ఐఐటీ, నీట్, క్యాట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమయ్యేలా వచ్చే ఏడాది నుంచి సిలబస్‌లో మార్పు చేసేందుకు సన్నద్ధమవుతోంది.జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 6,372 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,444 మంది చదువుతున్నారు. ఏటా ప్రైవేటు కళాశాలల్లో ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంటోంది. ప్రభుత్వ కళాశాలల్లో మాత్రం 40 నుంచి 45 శాతం మించడం లేదు. ఈ నేపథ్యంలో ఇంటర్ విద్యను ప్రక్షాళన చేస్తామని చెప్పిన మంత్రి నారా లోకేశ్ ఈఏడాది ప్రోగ్రెస్ విధానం అమలుకు శ్రీకారం చుట్టారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దేలా చర్యలు చేపడుతున్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో విద్యార్థుల హాజరుతో పాటు వారు అంతర్గత పరీక్షల్లో సాధించిన మార్కుల వివరాలు ప్రోగెస్ కార్డుల్లో నమోదు చేసి.. వాటిని తల్లిదండ్రులకు పంపనున్నారు. వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు తెల్లరంగు, జనరల్‌లో మొదటి సంవత్సరం చదివే వారికి లేత పసుపు రంగు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లేత నీలం రంగుల్లో ఈ కార్డులు ముద్రిస్తారు. ప్రోగెస్ విధానం వల్ల వెనుకబడిన విద్యార్థుల వివరాలు కళాశాల అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ముందుగానే తెలుస్తుంది. అలాగే వారు కళాశాలకు సక్రమంగా వెళ్తున్నారా? లేదనేది కూడా తల్లిదండ్రులకు సమాచారం అందుతుంది. ఈ క్రమంలో ఫలితాల్లో వెనకబడిన వారిపై అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించే.. మరింత తర్ఫీదు ఇచ్చే అవకాశం ఉంది. ఫలితంగా ఉత్తీర్ణతా శాతం పెరుగుతుంది. సిలబస్‌లో మార్పు కేంద్రస్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులు కేంద్రస్థాయిలో నిర్వహించే ఐఐటీ, నీట్‌తో పాటు కామర్స్ చదివే విద్యార్థులకు నిర్వహించే క్యాట్ వంటి పరీక్షల్లో తగిన తర్ఫీదు పొందేలా ఇంటర్‌లో పాఠ్యాంశాలను మార్చనున్నారు. ఈమేరకు ఇటీవల ఇంటర్ బోర్డు సమావేశంలో మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. అందుకు అధ్యాపకులకు కూడా వృత్యంతర శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్ బోర్డు అధికారులు ప్రణాళికలను రూపొందించారు. ఇదిలా ఉండగా ఈ నెల 15 నుంచి క్వార్టర్లీ పరీక్షలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.ఆదేశాలు జారీ చేశాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు జారీ చేశాం. బోర్డు ఆదేశాల మేరకు పరీక్షలు నిర్వహించాలని సూచించాం.

